
www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 1 డిసెంబర్ 2023












# సీక్వెల్ మిస్సింగ్
# కంటిన్యూ స్టోరీ బోల్తా

# మల్లారెడ్డి వ్యాఖ్యలపై బాలీవుడ్ ఫ్యాన్స్ నిప్పులు

ఆ వ్యాఖ్యలన్ని మల్లారెడ్డి నేరుగా హిందీలోనే వ్యాఖ్యానించారు. దీంతో ఆ వ్యాఖ్యలు బాలీవుడ్ అభిమానుల ఆగ్రహానికి దారి తీస్తున్నాయి. ల్లారెడ్డి వ్యాఖ్యలపై బాలీవుడ్ ఫ్యాన్స్ నిప్పులు! నిన్నటి రోజున హైదరాబాద్ లో జరిగిన 'యానిమల్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మంత్రి మల్లా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరో ఐదేళ్లలో హిందుస్తాన్.. బాలీవుడ్..హాలీవుడ్ ని..తెలుగు ప్రజలు రూల్ చేస్తారని.. ముంబై పాతదైపోతుందని..బెంగుళూరు ట్రాఫిక్ జామ్' అంటూ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో బాలీవుడ్ నటుడు.. యానిమల్ హీరో రణబీర్ ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆయన మాటలకు ఎలా రియాక్ట్ కావాలో ఆయనకీ అర్ధం కాలేదు. వెంటనే తలపట్టుకుని కొంచెం ఇబ్బంది పడినట్టు అనిపించింది. ఆ వ్యాఖ్యలన్ని మల్లారెడ్డి నేరుగా హిందీలోనే వ్యాఖ్యానిం చారు.దీంతో ఆ వ్యాఖ్యలు బాలీవుడ్ అభిమానుల ఆగ్రహానికి దారి తీస్తున్నాయి. మల్లారెడ్డి వ్యాఖ్యలపై బాలీవుడ్ ఫ్యాన్స్ మండి పడుతున్నారు. హిందీ నటుల ముందే బాలీవుడ్ ని కించపరుస్తారా? ఇవేం వ్యాఖ్యలు..నలుగురు ఉన్నప్పుడు పబ్లిక్ లో ఇలా మాట్లాడుతారా? అదే వేదికపై సల్మాన్ ఖాన్ గనుక ఉంటే మల్లారెడ్డి వ్యాఖ్యలకు అప్పుడే కౌంటర్ పడిపోయేదని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు పెడుతున్నారు. – 'అథర్వ' సింగిల్ షాట్ స్నీక్ పీక్.. ఇదేదో కొత్తగా ఉందే.. సన్నివేశం చూస్తుంటే మల్లారెడ్డి వ్యాఖ్యల వివాదం పెద్ద దుమారమే రేపేలా ఉన్నాయి. ఆయన ప్రజాప్రతినిధి హోదాలో ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం జాతీయ స్థాయి రాజకీయాల్లోనూ చర్చనీయాం శగానూ మారుతున్నాయి. మరి వీటిపై బాలీవుడ్‌లో మిగతా నటుల నుంచి ఎలాంటి రిప్లై వస్తుందన్నది చూడాలి. అలాగే మల్లారెడ్డి వీటికి వివరణ ఇస్తారా? అన్నది ఆసక్తికరమే. మల్లారెడ్డి యూనిర్శిటీలోనే 'యానిమల్' ఈవెంట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రాంగణంలో వేలాది మంది జనాలు ఉన్నారు. మల్లారెడ్డి గురించి తెలుగు అభిమానులకు తెలుసు కాబట్టి! పెద్దగా పట్టించుకోరు. ఆయన గత ఇంటర్వ్యూల్లో సైతం వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సందర్భాలున్నాయి. కానీ తెలుగు మీడియా వాటిని



పెద్దగా ఫోకస్ చేయలేదు. సరదా వ్యాఖ్యలుగానే పరిగణించింది. కానీ ఈసారి సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది.

# బాపు వంశవృక్షం నా మొదటి సినిమా

బావు 'వంశవృాఎక్షం' నా మొదటి సినిమా: అనీల్ కవూర్ అనిల్ కవూర్ ప్రీరిలీజ్ వేదికపై మాట్లాడుతూ.. నా మొదటి చిత్రం ఇక్కడే నటించాను. తొలి చిత్రం 'వంశవృాఎక్షం' గొప్ప దర్శకులు బావు గారి దర్శకత్వంలో చేశాను. బావు 'వంశవృాఎక్షం' నా మొదటి సినిమా: అనీల్ కవూర్ రణ్బీర్ కవూర్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన 'యానిమల్' డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. హైదరాబాద్ లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో బాలీవుడ్ దిగ్గజ నటుడు అనీల్ కవూర్ తనదైన ఎనర్జీతో జోష్ ని నింపారు. అనిల్ కవూర్ ప్రీరిలీజ్ వేదికపై మాట్లాడుతూ.. నా మొదటి చిత్రం ఇక్కడే నటించాను. తొలి చిత్రం 'వంశవృాఎక్షం' గొప్ప దర్శకులు బావు గారి దర్శకత్వంలో చేశాను. నా వునాది దక్షిణాది పరిశ్రమలోనే పడింది. ఇక్కడే అన్నీ నేర్చుకున్నాను. ఇప్పుడు నా రెండో తెలుగు సినిమాగా యానిమల్ విడుదల కావడం ఆనందంగా వుంది. సందీప్ ఈ కథ చెప్పగానే మరో ఆలోచన లేకుండా ఒప్పుకున్నాను. ఈ కథని సందీప్ అద్భుతంగా రాసుకున్నాడు. అందరూ ఇందులో ఎమోషన్స్ కు కనెక్ట్ అవుతారు. రణబీర్, ర్ష్మిక, బాబీ అందరితో కలసి పని చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. చాలా చక్కని నటీనటులు ఇందులో ఉన్నారు" అని అన్నారు. ఇదేదో కొత్తగా ఉందే.. ఇక ఇదే వేదిక వద్దకు విచ్చేసిన మహేష్ ని సూపర్ స్టార్ వేదికపైకి రావాలంటూ ఆహ్వానించిన అనీల్ కవూర్ మహేష్ సినిమాలోని హిట్ పాటకు డ్యాన్సులు చేసారు. మహేష్ ని స్టెప్పులేయాలని అనీల్ కోరగా, మహేష్ చాలా సింవుల్ గా సీనియర్ నటుడికి ఒక హగ్ ఇచ్చారు. తనదైన శైలిలో నవ్వేస్తూ ఆ ఎపిసోడ్ నుంచి తప్పించుకున్నారు. అనంతరం స్పీచ్ లో మహేష్ సీనియర్ నటుడు అనీల్ కవూర్ ఛామ్ ని ఎనర్జీని ప్రశంసించారు. ఆయన వయసుతో సంబంధం లేకుండా ఛామ్ మెయింటెయిన్ చేస్తూ తనకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.



# గ్రీన్‌లో ఘాటైన మందన్నా



యానిమల్ ర్ష్మిక.. గ్రీన్ లో ఘాటైన షో నేషనల్ క్రష్ ర్ష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. యానిమల్ ర్ష్మిక.. గ్రీన్ లో ఘాటైన షో నేషనల్ క్రష్ ర్ష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. సినిమాని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తుండడంతో అన్ని భాషల్లో మూవీ టీం వరుస ప్రమోషన్స్ చేస్తోంది. రణ్ బీర్ కవూర్ హీరోగా నటించిన ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ డిసెంబర్ 1న థియేటర్స్ లో సందడి చేయనుంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, ట్రైలర్ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబట్టాయి. సినిమాలో ర్ష్మిక మరింత గ్లామర్ గా కనిపించబోతున్నట్లు ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్ చూస్తే అర్థమవుతుంది. ఇక ప్రమోషన్స్ లోనూ తన గ్లామర్ తో ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇలాంటి తరుణంలో తాజాగా సోషల్ మీడియాలో ర్ష్మిక మందన కు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లిక్స్ రిలీజ్ చేసింది. ఈ ఫోటోల్లో ర్ష్మిక మరోసారి తన గ్లామర్ తో అదరగొట్టేసింది. ర్ష్మిక లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లెక్స్ రిలీజ్ చేస్తూ. ఇదేదో కొత్తగా ఉందే.. మా లక్ష్యం మజ్ను గా ఉండటమే.. ర్ష్మిక మందన అది జరిగేలా చూసుకుంది అంటూ పోస్ట్ లో పేర్కొంది. ఈ ఫోటోలో ర్ష్మిక నియాన్ గ్రీన్ కలర్ సూట్ ధరించి హాట్ ఫోజులతో కుర్ర కారు మతులు పోగొట్టింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ ర్ష్మిక గ్లామర్ కి ఫిదా అవుతూ..' గ్రీన్ సూట్ లో ర్ష్మిక గ్లామర్ అదిరిపోయింది', 'ఈ ఫోటోల్లో ర్ష్మిక చాలా హాట్ గా కనిపిస్తుంది', 'యానిమల్ బ్యూటీ టూ హాట్'.. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. దీంతో ర్ష్మిక లేటెస్ట్ పిక్స్ సోషల్ మీడియా అంతటా వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే నెట్ ఫ్లిక్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మిషన్ మజ్ను' అనే సినిమాలో ర్ష్మిక మందన హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ మల్హోత్రా హీరోగా నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక యానిమల్ విషయానికొస్తే.. అర్జున్ రెడ్డి మూవీ ఫేమ్ సందీప్ రెడ్డి వంగ ఈ సినిమాని డైరెక్ట్ చేశారు. సినిమాపై ఇప్పటికే ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ యాక్టర్స్ అనిల్ కవూర్, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాదర్ అండ్ సన్ బాండింగ్ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతోంది. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.
















కూర్మనాయకి

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



నిఖిత శర్మ

# సీక్వెల్ మిస్సింగ్ కంటిన్యూ స్టోరీ బోల్తా

## ఆకట్టుకోని డబుల్ మూవీస్ కలిసి వస్తున్నవి కొన్ని మాత్రమే

ఇక, పోలీస్ పాత్ర అంటే ఇప్పటికి టక్కున గుర్తుకు వచ్చేది పోలీస్ స్టోరీ. ఆ సినిమా అప్పట్లో చేసిన సంచలనాలు అంతాఇంతా కాదు. పోలీస్ లే కాదు.. ప్రేక్షకులు కూడా ఈ సినిమాను ఇప్పటికీ మర్చి పోలేదు. ఇప్పటికి ఆ సినిమా వస్తుందంటే టీవీలకు హత్తుకుపోయే ప్రేక్షకులు చాలా మంది ఉన్నారు. అందులోని డైలాగ్స్ ప్రతీది ఒక అద్భుతమే. ఆ సినిమాకు సీక్వెల్ గా వచ్చిన పోలీస్ స్టోరీ2 అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ సినిమా ఎప్పుడు విడుదలైందో కూడా ఎవ్వరికి తెలియనంతగా చెత్త రికార్డ్ ఆ సినిమా మూటగట్టుకుంది.

ఇక, సరైన హిట్స్ లేక అల్లాడి పోతున్న పవన్ కళ్యాణ్ కు పదేళ్ల తర్వాత గబ్బర్ సింగ్ సినిమాతో మంచి హిట్ పడింది. దానికి సీక్వెల్ గా సర్దార్ గబ్బర్ సింగ్ తీశారు. అది ఫ్లాప్ అయింది. గబ్బర్ సింగ్ సినిమా విజయాన్ని చిత్ర యూనిట్ ఎంజాయ్ చేసేలోపే సర్దార్ గబ్బర్ సింగ్ ఫ్లాప్ కావడం అందరిని ఇబ్బంది గురిచేసింది. ఇలా సీక్వెల్ తీసిన 90 శాతం సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బొక్క బోర్లా పడ్డాయి. బాహుబలి, కేజీఎఫ్ సినిమాలే సౌత్ ఇండియా నుండి సీక్వెల్ విజయాలు అందు కున్నాయి. ఆ తర్వాత జగపతి బాబు హీరోగా వచ్చిన గాయం చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అయితే కొన్నేళ్ల తరువాత దానికి సీక్వెల్ గా వచ్చిన గాయం2 ఫ్లాప్ అయ్యింది. ఇక, ఛార్మీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన మంత్ర చిత్రం హిట్ అయ్యింది. అయితే దానికి సీక్వెల్ గా వచ్చిన మంత్ర2 ఫ్లాప్ అయ్యింది. రజినీ కాంత్ హీరోగా పి.వాసు డైరెక్షన్లో తెరకెక్కిన చంద్రముఖి చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అయితే దానికి సీక్వెల్ గా వెంకటేష్ తో నాగవల్లి ని తెరకెక్కించాడు పి.వాసు. అయితే ఈ చిత్రం ఆశించిన స్థాయి విజయాన్ని సాధించలేదు. చంద్రముఖికి సీక్వెల్గా చంద్రముఖి 2 వచ్చినా.. అది ప్రేక్షకుల ముందుకు వచ్చిందా లేదా అనే సందేహాలే కొనసాగుతున్నాయి.

దివంగత ముఖ్యమంత్రి మరియు టాలీవుడ్ నెంబర్ వన్హీరో అయిన నందమూరి తారకరామారావు జీవిత చరిత్రతో ఎన్టీఆర్ కథానాయకుడు ఎన్టీఆర్ మహానాయకుడు చిత్రాలను రూపొందించాడు బాలకృష్ణ. అయితే ఈ ఎన్టీఆర్ కథానాయకుడు కొంత పర్వాలేదు అనిపించినా.. ఎన్టీఆర్ మహానాయకుడు చిత్రం మాత్రం ఘోర పరాజయాన్ని చవిచూసింది.

ఇటీవల అనిల్రావిపూడి నిర్మించిన ఎఫ్3 కూడా ఘోర పరాజయాన్ని

3వ పేజీలో...


**ఒక సినిమా విజయం సాధించింది అంటే సదరు దర్శకుడిపై నెక్ట్స చాలా అంచనాలు ఉంటున్నాయి. వాటిని కొంతమంది ఒడిసిపట్టుకుంటున్నారు. మరికొంతమంది అదే సినిమాకు సీక్వెల్ అంటూ బొక్కాబోర్లా పడుతున్నారు. ఇందులో ట్రెండింగ్ దర్శకుడు అనిల్ రావిపూడి వంటి వారు కూడా ఉంటున్నారు. ఇప్పటికే చాలా సినిమాలు సీక్వెల్లో బోల్తా పడ్డాయి. ఒకటీ, రెండు భారీ బడ్జెట్సినిమాలే కొంత సక్సెస్ రాబట్టుకుంటున్నాయి. కథనాన్ని మధ్యలో కట్చేసి కొనసాగింపు చేసిన సినిమాలే సీక్వెల్తో సక్సెస్ అవుతున్నాయి. వాటిపై సదరు దర్శకులు, నిర్మాతలు కూడా హోప్స్ పెంచుతున్నారు. అందుకే అవి విజయాన్ని అందుకుంటున్నాయి.**

### బాలీవుడ్ నుంచి ఇటు

బాలీవుడ్లో మొదలైన సీక్వెల్ ఫార్ములా మెల్ల మెల్లగా సౌత్ కు పాకింది. హిట్ అయిన సినిమా క్రేజ్ ను బట్టి అదే డైరెక్టర్ లేదా వేరే డైరెక్టర్.. అదే హీరోతో లేదా అదే థీమ్ తో తెరకెక్కించడం అనేది దీని ప్రధాన ఉద్దేశం. అయితే ఈ ఫార్ములా బాలీవుడ్లో చాలా మేరకు వర్కౌట్ అయ్యింది, తరువాత కాలీవుడ్లో కూడా కొంతవరకూ వర్కౌట్ అయ్యింది. కానీ టాలీవుడ్ కు వచ్చేసరికి ఈ ఫార్ములా పూర్తిగా ఫెయిల్ అయ్యిందనే చెప్పాలి. సాయి కుమార్ దగ్గర నుండీ మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ వరకూ హిట్టు సినిమా సీక్వెల్స్ లో నటించి చేతులు కాల్చుకున్నారు. భీభత్సమైన హైప్ తో ఆ సీక్వెల్స్ విడుదల అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశను మిలిచ్చాయి.

### సీక్వెల్.. షటప్

కొన్ని సినిమాలు మంచి విజయాన్ని అందుకుంటాయి. అలా సూపర్ హిట్ అయినా సినిమాల క్రేజ్ ని వాడుకుంటూ వాటికీ సీక్వల్స్ గా కొన్ని సినిమాలను




దర్శక నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఈ పరిస్థితి బాలివుడ్, కోలీవుడ్, హాలివుడ్లో ఎలా ఉన్నా.. తెలుగు లో వచ్చి సూపర్ హిట్ అయినా సినిమాలకి సీక్వల్ గా వస్తూ ఫ్లాప్ అవుతున్న మూవీ జాబితా పెరుగుతూనే ఉన్నది. నిజానికి, ఒక సినిమా హిట్ అయిందంటే చాలు ప్రేక్షకులు ఆ సినిమా మత్తులో ఉండిపోతారు..ఫలితంగా ఆ సినిమాకు సీక్వెల్ గా మరో సినిమా తీయాలని అటు నిర్మాతలు, డైరెక్టర్లు పరితపిస్తుండగా.. ముందస్తు ప్రచారంతో ప్రేక్షకుడు ఆ సినిమా చూడాలని అనుకుంటారు. అన్నిచిత్ర పరిశ్రమల్లో కంటే టాలీవుడ్ ఈ జోరు బాగా పెరిగింది. అత్యధిక డబ్బింగ్, సీక్వెల్ చిత్రాలు తెలుగు చిత్ర సీమ రికార్డులోనే ఉన్నాయి. అయితే, సీక్వెల్ సినిమాలు విజయాలు సాధించిన దాఖలాలు చాలా అరుదుగా వున్నా వాటిపై ఇంకా దృష్టి పెడుతూనే ఉన్నారు.

### నాగార్జునకూ తప్పలేదు

ఇక, అక్కినేని నాగార్జునకు సైతం ఇలాంటి పరిస్థితులు తప్పలేదు. నాగార్జున హీరోగా, సోనాలి బింద్రే హీరోయిన్ గా చేసిన మన్మథుడు సినిమా సక్సెస్ సాధించింది. ఈ సినిమాకి త్రివిక్రమ్ కథ మాటలు అందించారు. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఏకంగా నాగార్జునకు మన్మథుడు అని నిక్నేమ్ కూడా ఖరారు అయింది. దాంతో చాలా సంవత్సరాల తరువాత నటుడు రాహుల్ డైరెక్షన్ లో నాగార్జున హీరో గా మన్మథుడు 2 సినిమా వచ్చింది. ఈ సినిమా ఎవ్వరు ఊహించని విధంగా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత రాజుగారి గది 2, 3 కూడా అంతే. ఈ సినిమాలు సీక్వెల్తో నాగార్జునకు ఫ్లాప్ సినిమాల లిస్టు పెంచినట్లుగా మారింది.

### భారీ అంచనాలు బోల్తా


సీక్వెల్కథనంతో వచ్చిన ఆర్య2 సినిమా అట్టర్ఫ్లాప్ అయింది. ఈ సినిమా భారీ డిజాస్టర్ అయింది. ఇంతకు ముందు వచ్చిన ఆర్య సినిమా సూపర్ హిట్ అవడం తో అదే క్రేజ్ తో వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఫ్లాప్ అయింది. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డప్పటికీ ఆయన కష్టానికి ప్రతిఫలం దక్కలేదు.

ఆ తరువాత కిక్ 2. అంతకుముందు రవితేజ హీరోగా ఇలియానా హీరోయిన్ గా వచ్చిన కిక్ సినిమా సూపర్ హిట్ అయింది. సురేందర్ రెడ్డి డైరెక్షన్ కూడా ఈ సినిమా కి చాలా ప్లస్ అయిందని చిత్ర పరిశ్రమలో టాక్. ఇదే ఊపుతో ఈ సినిమా కి సీక్వల్ గా వచ్చిన కిక్ 2 సినిమా మాత్రం ప్రేక్షకుల ముందు నిలువునా బోల్తా కొట్టింది. కిక్కు సీక్వెల్ గా వచ్చిన కిక్2 సినిమాతో నిర్మాత నందమూరి కళ్యాణ్ రామ్ భారీగా నష్టాల పాలయ్యాడు.



ఇవే కాకుండా పెద్ద హీరోలు కూడా సీక్వెల్ తో బోల్తా పడ్డారు. టాలీవుడ్ లో భారీ అంచనాలతో విడుదలైన ప్రధానమైన సీక్వెల్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బొక్కబోర్లా పడ్డాయి. 2005 లో విడుదలైన శంకర్ దాదా ఎంబీబీఎస్ సినిమా అప్పట్లో మంచి విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని జయంత్ డైరెక్ట్ చేశాడు. దీనికి సీక్వెల్ గా శంకర్ దాదా జిందాబాద్ సినిమా వచ్చి ఘోరమైన ఫెయిల్యూర్గా మిగిలి పోయింది.



**మొదటి పేజీ తరువాయి...**

ూటగట్టుకున్నది. ఇదే వరుసలో హిట్ 2, పొలిమేర2 వంటి సినిమాలు కూడా అలా వచ్చి.. ఇలా వెళ్లిపోయాయి.

## కొంత సక్సెస్

అయితే, సీక్వెల్ చేసిన ప్రతీ సినిమా హిట్ కావాలి అని లేదు. సీక్వెల్ సక్సెస్





కావనే టాక్ కూడా తప్పే. ఎందుకంటే బాహుబలి, కేజీఎఫ్2 సినిమాలు సక్సెస్లో నిలిచాయి. ఇప్పుడు పుష్ప2 కోసం కూడా భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. ఇక, డిఫరెంట్ సినిమాలతో హడావిడి చేసే డైరెక్టర్ రవిబాబు అవును సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఒక ఇల్లు.. కొన్ని మాత్రమే పాత్రలతో.. హరర్ థ్రిల్లర్ ను అద్భుతంగా తీర్చిదిద్దాడు. ఈ సినిమా మంచి సక్సెస్ సాధించింది. కాని ఈ సినిమాకు కొనసాగింపుగా వచ్చిన అవును2 మాత్రం ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయింది.

ఇక, రఘువరన్ బీటెక్ పేరుతో తీసిన మూవీ టాలీవుడ్ యూత్ కు బాగా కనెక్ట్ అయ్యింది. ఇక ఈసినిమాను ఇలా ఉంచ కుండా.... ధనుష్ భార్య సౌందర్య రజనీ కాంత్ డైరెక్షన్ లో ఈ సినిమాకు సీక్వెల్ గా.. విఐపి2 ను తెరకెక్కించి ధారుణంగా దెబ్బ తిన్నారు. ఈమూవీ ప్లాప్ లిస్ట్ లోకి వెళ్ళిపోయింది.




## మొదలైంది రక్త చరిత్రతతోనే

సినిమా ఇండస్ట్రీలో సీక్వెల్ను ఒక విధంగా వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ బాలివుడ్ ముందుకు తెచ్చారు. మాజీ మంత్రి పరిటాల రవి జీవిత చరిత్రతో తెరకెక్కించిన రక్త చరిత్రను రెండు బాగాలుగా తీశారు. దీంతో ఏపీ రాజకీయాల్లో ఈ రెండు సిని మాలు కొంత మేరకు విజయాలను దక్కించుకున్నాయి. ఆ తర్వాత వ్యూ హం కూడా అదే కోవలో వస్తున్నది.




## ట్రెండ్.. బట్..?

నిజానికి, ఇప్పుడు ఒక సినిమాను రెండు భాగాలుగా తెరకెక్కించడం అనేది ఇప్పుడు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సరికొత్త ట్రెండ్ గా మారిపోయింది. ఇటీవల కాలంలో పలు పాన్ ఇండియా చిత్రాలు రెండు పార్ట్స్ థియేటర్లలోకి వచ్చి, ప్రేక్షకులను అలరించాయి. ఫస్ట్ పార్ట్ తో జనాల్లో ఆసక్తిని రేకెత్తించి, రెండో భాగంతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు. 'రక్త చరిత్ర' సినిమాతో సంచలన దర్శకుడు ఆర్జీవీ ఒక కథను రెండు భాగాలుగా చెప్పే విధానానికి శ్రీకారం చుట్టగా.. దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి 'బాహుబలి' చిత్రంతో దాన్ని ట్రెండ్ గా మార్చేశారు. ఆ తర్వాత ఇండస్ట్రీ అంతా అదే ఫాలో అవుతూ వస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్' 'బాహుబలి: ది కన్క్లూజన్' సినిమాల తర్వాత, కన్నడలో కేజీఎఫ్మూవీని చాప్టర్-1 అండ్ చాప్టర్-2 అంటూ రెండు భాగాలుగా తీసి భారీ విజయాన్ని అందుకున్నారు. అలానే తమిళ్ లో తీసిన 'పొన్నియన్ సెల్వన్' చిత్రం కూడా హిట్ అయింది. దర్శకుడు సుకుమార్ సైతం 'పుష్ప' సినిమాకి ఇక్కన స్ట్రాటజీని ఫాలో




అయిపోయారు. 'పుష్ప: ది రైజ్' మూవీ హిట్ అవ్వడంతో, సెకండ్ పార్ట్ 'పుష్ప: ది రూల్'పై అందరిలో అంచనాలు నెలకొన్నాయి. ఇదే క్రమంలో ప్రభాస్ నటిస్తున్న 'సలార్' సినిమాని కూడా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సలార్ పార్ట్ 1 - సీజ్ ఫైర్' చిత్రాన్ని








డిసెంబర్ 22న విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ లిస్టులోకి 'దేవర' సినిమా కూడా వచ్చి చేరింది. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా రెండు భాగాలుగా రిలీజ్ చేయనున్నట్లు అధికారి కంగా ప్రకటించారు. విస్తృాఎతమైన కథను, బలమైన పాత్రల్ని, వాటి భావోద్వే గాల్ని పూర్తి స్థాయిలో తెరపైకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ




నిర్ణయం తీసుకున్నట్లు దర్శకుడు తెలిపారు. కోస్టల్ బ్యాక్ డ్రాప్ లో భయం అనే భావోద్వే గంతో ఈ కథని రెండు భాగాలుగా చెబుతున్నామన్నారు. తొలి భాగాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 5న థియేట ర్లలోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల వచ్చిన శ్రీకాంత్ అడ్డాల 'పెద కాపు' చిత్రాన్ని రెండు పార్ట్స్ గా తెరకెక్కిస్తున్నట్లు విడు దలకు ముందే అనౌన్స్ చేసారు. ఫస్ట్ పార్ట్ ప్లాప్ కావడంతో 'పెదకాపు 2' ఉంటుందో లేదో అనే సం దేహాలు వ్యక్తం అవుతు న్నాయి. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరి హర వీర మల్లు' మూవీని కూడా రెండు బాగాలుగా చేసే అవకాశం ఉందని నిర్మాత ఏఎం రత్నం హింట్ ఇచ్చారు. ఇంకా సెట్స్ మీదకు రాని త్రివిక్రమ్ - అల్లు అర్జున్ సినిమా కూడా ఈ జాబితాలో చేరనుందనే ప్రచారం జరుగుతోంది. సుమారు రూ. 300 కోట్లతో త్రివిక్రమ్, అల్లు అర్జున్ సినిమా తెరకెక్కుతున్నట్లు సినీ ఇండస్ట్రీలో టాక్.



(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# టైటిల్ రేస్‌లో ఆ ముగ్గురే ఎందుకు?

టైటిల్ రేసులో ఆ ముగ్గురే ఎందుకు..? అందులో ఒకరు సీరియల్ యాక్టర్ అమర్ కాగా మరొకరు ఒకప్పటి హీరో శివాజి, మూడో వ్యక్తి కామన్ మ్యాన్ గా వచ్చిన పల్లవి ప్రశాంత్. టైటిల్ రేసులో ఆ ముగ్గురే ఎందుకు..? బిగ్ బాస్ సీజన్ 7 మరో 3 వారాల్లో ముగుస్తుంది. సీజన్ 6 డిజాస్టర్ అవ్వడంతో సీజన్ 7 ఉల్టా పుల్టా అంటూ మొదటి నుంచి ఆడియన్స్ ని ఎంగేజ్ చేస్తూ వచ్చారు. హోస్ట్ నాగార్జున కూడా ఇదివరకులా స్క్రిప్ట్ ఇస్తే చదవడం అన్నట్టు కాకుండా తను కూడా ఎపిసోడ్స్ చేస్తున్నట్టు అనిపించారు. హోస్ట్ గా నాగార్జున ఈ సీజన్ అదరగొట్టేస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక 3 వారాల్లో టైటిల్ ఎవరు ఎత్తుతారు అన్నది తెలుస్తుంది. ప్రస్తుతం హౌస్ లో ఎనిమిది మంది హౌస్ మెట్స్ ఉన్నారు. వీరిలో ముగ్గురు ఎలిమినేట్ అవుతారు. టాప్ 5 లో ఎవరు విజేత అవుతారన్నది తెలుస్తుంది. ఇప్పటివరకు ఉన్న బజ్ ని బట్టి చూస్తే టైటిల్ రేసులో ముగ్గురు పోటీ పడుతున్నట్టు తెలుస్తుంది. అందులో ఒకరు సీరియల్ యాక్టర్ అమర్ కాగా మరొకరు ఒకప్పటి హీరో శివాజి, మూడో వ్యక్తి కామన్ మ్యాన్ గా వచ్చిన పల్లవి ప్రశాంత్. ఓపెనయ్యాడు బిగ్ బాస్ కు వెళ్లడమే తన లక్ష్యంగా పెట్టుకుని పల్లవి ప్రశాంత్ యూట్యూబ్ వీడియోలు చేయగా అతన్ని హౌస్ లోకి కామన్ మ్యాన్ కేటగిరిలో తీసుకొచ్చారు. మొదట్లో రెండు మూడు వారాల కన్నా కష్టమే అనిపించిన ప్రశాంత్ శివాజి సపోర్ట్ తో అదరగొట్టేశాడు. హౌస్ లో వన్ ఆఫ్ ది స్ట్రాంగ్ కంటెస్టెంట్ గా నిలిచాడు పల్లవి ప్రశాంత్. టైటిల్ రేసులో మొదటి రెండు స్థానాల్లో ఉన్నాడు పల్లవి ప్రశాంత్. ఇక సీరియల్ హీరో అమర్ దీప్ మొదట్లో కాస్త అతి చేసినా వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ వచ్చాక తన ఆట తీరు మార్చుకున్నాడు. లాస్ట్ 2, 3 వారాలు అతని ఆట అదరగొట్టేస్తుంది. కెప్టెన్ అవ్వలేదన్న కసితో టైటిల్ కొట్టాలని టార్గెట్ పెట్టుకున్నాడు. అమర్ కూడా టాప్ 2, 3 స్థానాల్లో ఉన్నాడు. ఇక మొన్నటిదాకా శివాజిదే ఈ సీజన్ టైటిల్ అనే టాక్ ఉండగా అమర్ ని కెప్టెన్ కానివ్వకుండా చేయడంతో ఆయన 3వ స్థానానికి పడిపోయాడు. సో ప్రస్తుతానికి శివాజి థర్డ్ పొజిషన్ లో ఉన్నాడు. మధ్యలో ఎవరు ఏ స్థానానికైనా వెళ్లే ఛాన్స్ ఉంది. అయితే టైటిల్ రేసులో అయితే ఈ ముగ్గురు మాత్రమే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పల్లవి ప్రశాంత్ టైటిల్ విన్ అయితే కామన్ మ్యాన్ గా వచ్చి సంచలనం సృాఎష్టించినట్టు అవుతుంది.





## ఈ వారం నామినేషన్స్ లిస్ట్ ఇదే..

రిస్క్ ఎవరికి అంటే..? అమర్ కాకుండా ప్రియాంక, శోభా శెట్టి, శివాజి, పల్లవి ప్రశాంత్, గౌతం, యావర్, అర్జున్ నామినేషన్స్ లో ఉన్నారు. ఈ వారం నామినేషన్స్ లిస్ట్ ఇదే.. రిస్క్ ఎవరికి అంటే..? బిగ్ బాస్ సీజన్ 7 13వ వారం నామినేషన్ ప్రక్రియ పూర్తైంది. మరో 3 వారాల్లో పూర్తి కాబోతున్న ఈ సీజన్ లో ప్రస్తుతం హౌస్ లో ఎనిమిది మంది కంటెస్టెంట్స్ మాత్రమే ఉన్నారు. చివరి వారాలు కాబట్టి అందరిని నామినేట్ చేస్తున్నారు. ఈ క్రమంలో అమర్ తప్ప హౌస్ లో ఉన్న అందరు ఈ వారం నామినేషన్స్ లో ఉన్నారు. అమర్ కాకుండా ప్రియాంక, శోభా శెట్టి, శివాజి, పల్లవి ప్రశాంత్, గౌతం, యావర్, అర్జున్ నామినేషన్స్ లో ఉన్నారు. శివాజి లాస్ట్ వీక్ అర్జున్ కి కెప్టెన్సీ ఇచ్చేందుకు అమర్ ఎంత బతిమిలాడినా ఇవ్వలేదు. అయితే తనని వాడుకుని అమర్ ని కెప్టెన్ గా చేయనందుకు అర్జున్ శివాజిని నామినేట్ చేశాడు. అర్జున్ తనని నామినేట్ చేస్తాడని ఊహించని శివాజి తిరిగి అతన్ని నామినేట్ చేశాడు. ఇక మరోపక్క అమర్ కెప్టెన్ అయ్యేందుకు పల్లవి ప్రశాంత్ సపోర్ట్ చేయగా టాస్క్ లో ప్రశాంత్ సరిగా ఆడలేదని అమర్ నామినేట్ చేశాడు. అమర్ పై నమ్మకం పెట్టుకుంటే తననే నామినేట్ చేశాడని పల్లవి ప్రశాంత్ బాధ పడ్డాడు. ఇదేదో కొత్తగా ఉందే.. ఇలా నమ్మకాలు అపనమ్మకాల మధ్య ఈ వారం నామినేషన్స్ ప్రక్రియ జరిగింది. అమర్ నామినేషన్స్ లో లేకపోవడం వల్ల కచ్చితంగా ప్రియాంక, శోభా శెట్టిలకు కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. అమర్ ఫ్యాన్స్ అంతా కూడా వారిద్దరికి ఓట్స్ స్ప్లిట్ చేస్తారు. సో ఈ వారం నామినేషన్స్ లో ఏడుగురు ఉండగా లీస్ట్ ఇద్దరిలో అర్జున్, గౌతం ఉండే అవకాశం ఉంది. ఆ ఇద్దరు ఈ వారం డేంజర్ జోన్ లో ఉన్నారని చెప్పొచ్చు. అర్జున్ వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చాడు. టాస్కుల్లో బాగానే ఆడుతున్నా ఇంకా ఓపెన్ అవ్వట్లేదన్నది హౌస్ మెట్స్ కామెంట్. అంతేకాదు లాజికల్ గా మాట్లాడటం వరకు ఓకే కానీ ఏదైనా గొడవ జరిగినప్పుడు ఒక స్టాండ్ తీసుకోకపోవడం కూడా అతన్ని వెనక్కి నెట్టేస్తుంది. గౌతం మాత్రం ఏ బ్యాచ్ తో కలవకుండా శివాజిని టార్గెట్ చేస్తూ ఆట కొనసాగిస్తున్నాడు. ఈ వారం కచ్చితంగా ఒక స్ట్రాంగ్ కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ వారం టికెట్ టు ఫినాలే టాస్క్ జరుగుతుంది. అది గెలిస్తే మాత్రం వారు మొదటి టాప్ 5 కంటెస్టెంట్‌గా ఫిక్స్ అయినట్టే. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి వస్తుందో చూడాలి.




## రూ.1.82 లక్షలు.. బిబి నాగ్ రేంజ్ ఇది



రూ. 1.82 లక్షలు.. బిబి నాగ్ రేంజ్ ఇది తాజాగా బిగ్బాస్ షో కోసం నాగార్జున ధరించిన స్వెట్ షర్ట్ ని సామాన్యులు మాత్రమే కాకుండా ఉన్నత స్థాయి వారు కూడా కొనుగోలు చేయడం సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. లక్షలు.. బిబి నాగ్ రేంజ్ ఇది సినిమాల్లో స్టార్స్ ధరించే ఔట్ ఫిట్ లపై వారి అభిమానులు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ఒక హీరో ఏదైనా సినిమాలో ఒకే తరహా ఔట్ ఫిట్ ను లేదా డిఫరెంట్ ఔట్ ఫిట్ ను ట్రై చేస్తే ఆయన అభిమానులు వాటిని ఫాలో అవ్వడం మనం చూస్తూ ఉంటాం. అయితే హీరోలు ధరించే ఔట్ ఫిట్స్ ధర సామాన్యులు ఖర్చు పెట్టలేనంత ఉంటుంది. తాజాగా బిగ్బాస్ షో కోసం నాగార్జున ధరించిన స్వెట్ షర్ట్ ని సామాన్యులు మాత్రమే కాకుండా ఉన్నత స్థాయి వారు కూడా కొనుగోలు చేయడం సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. కోటీశ్వరులు మాత్రమే ఆ బ్రాండ్ ని అందుకోగలరు, ఆ తరహా స్వెట్ షర్ట్ ను ధరించగలరు. ఇంతకు నాగ్ సర్ ధరించిన ఆ స్వెట్ షర్ట్ ధర ఎంతో తెలుసా.. అక్షరాల రూ. 1.82 లక్షలు. నితిన్ ఓపెనయ్యాడు బిగ్బాస్ తాజా వీకెండ్ ఎపిసోడ్ కోసం ఈ విభిన్నమైన ఔట్ ఫిట్ ను నాగార్జున ట్రై చేశాడు. స్వచ్ఛమైన కాశ్మీరీ ఉన్నితో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లూయిస్ విట్టన్ బ్రాండ్ వారు ఈ స్వెట్ షర్ట్ ను తయారు చేశారు. ఫ్రెంచ్ లగ్జరీ బ్రాండ్ అయిన లూయిస్ వారి ఉత్పత్తులు అత్యంత ఖరీదైనవిగా గుర్తింపు ఉంది. నాగ్ ధరించిన ఈ స్వెట్ షర్ట్ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. నాగ్ ఏ ఔట్ ఫిట్ లో అయినా చాలా స్టైల్ గా కనిపిస్తారు, ఈ షర్ట్ లో అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉన్నారు అంటూ ఆయన అభిమానులు తెగ మురిసిపోతున్నారు. వీకెండ్ ఎపిసోడ్ ప్రారంభంలో కూడా బిగ్ బాస్ కంటెస్టెంట్స్ సర్ మీ షర్ట్ చాలా బాగుంది అన్నారు. మొత్తానికి నాగ్ తన ఔట్ ఫిట్ తో మరోసారి వార్తల్లో నిలిచారు. ఇక నాగ్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతానికి నా సామిరంగ సినిమా ను షూట్ చేస్తున్నారు. మరో రెండు వారాల్లో షూటింగ్ ను ముగించే విధంగా జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఆషికా రంగనాథన్ మరియు మిర్నా మీనన్ లు హీరోయిన్స్ గా నటిస్తుండగా విజయ్ బన్నీ దర్శకత్వం వహిస్తున్నాడు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 1 డిసెంబర్ 2023

# ఓటీటీలో దుమ్మురేపుతున్న సుస్మితాసేన్... టాప్10 మూవీస్, వెబ్ సీరీస్

## ఫిల్మ్‌ఫేర్ ఓటీటీ అవార్డులు




ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స 2023 జాబితా ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స 2023లో ఆలియా వెలుగులు ప్రసరించాయి. 'డార్లింగ్స్'లో తన అద్భుతమైన నటనకు ఉత్తమ నటి (వెబ్ ఒరిజిన ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స 2023 జాబితా ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స 2023లో ఆలియా వెలుగులు ప్రసరించాయి. 'డార్లింగ్స్'లో తన అద్భుతమైన నటనకు ఉత్తమ నటి (వెబ్ ఒరిజినల్ విభాగం)గా పురస్కారం అందుకుంది. ఆమె సోదరి షాహీన్ భట్తో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నటి షాహీన్, డార్లింగ్స్ డైరెక్టర్ జస్మీత్ కె రీన్, సహనటుడు విజయ్ వర్మతో కలిసి వేదికపై ఆనందాన్ని పంచుకుంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న విజయ్ వర్మ, అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్ 'దహాద్'లో తన అద్భుతమైన నటనకు అవార్డును కైవసం చేసుకున్నాడు. ఫిలింఫేర్ అవార్డ్లో వీరిద్దరూ సాధించిన విజయం వారి కెరీర్లకు మరింత బూస్ట్ ఇవ్వనుంది. – ఫోటో స్టోరి: శర్మా గాళ్స్ చందమామలు! తాజాగా ముంబైలో జరిగిన ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్కు చాలా మంది ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేదిక వద్ద సురీందర్ విక్కీ, రాజశ్రీ దేశ్పాండే, తన్నా వంటి నటీనటులు కోహ్రా, ట్రయల్ బై ఫైర్, స్కూప్ వంటి షోలలో తమ అద్భుతమైన ప్రదర్శనల కోసం హోమ్ ట్రోఫీలను తీసుకున్నారు. ట్రయల్ బై ఫైర్, జూబ్లీ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్లో తమ మార్కు చూపాయి. సాంకేతిక విభాగంలో పెద్ద విజయం సాధించడమే కాకుండా, విక్రమాదిత్య మోత్వానే ప్రైమ్ వీడియో సిరీస్ జూబ్లీ ఉత్తమ దర్శకుడు, సిరీస్ విభాగంలో అవార్డులను పొందింది. ఈ అవార్డుల్లో మరో పెద్ద విజేత , దీని సిరీస్ ట్రిప్లింగ్ సీజన్ 2.. పిచర్స్ సీజన్ 2 మొత్తం నాలుగు అవార్డులను పొందాయి. జూన్, 1997లో జరిగిన ఘోరమైన ఉపహార్ సినిమా అగ్నిప్రమాదం ఆధారంగా రూపొందిన నెట్ఫ్లిక్స్ షో 'ట్రయల్ బై ఫైర్'లో తన అత్యుత్తమ పనికి రాజశ్రీ దేశ్పాండే ఉత్తమ నటి, సిరీస్ (ఆడ) డ్రామా పురస్కారాన్ని గెలుచుకుంది. అభయ్ డియోల్–నటించిన సిరీస్ విమర్శకుల విభాగంలోను పురస్కారం గెలుపొందింది. నితిన్ ఓపెనయ్యాడు నెట్ఫ్లిక్స్ సిరీస్ కొహ్రా .. కరిష్మా తన్నా షో స్కూప్ అవార్డులను గెలుపొందాయి. సాంకేతిక విభాగంలో పనితనం సహా స్కూప్ రెండు ముఖ్యమైన విభాగాలలో గెలుచుకుంది. ఉత్తమ నటి (కరిష్మా తన్నా) ... ఉత్తమ సిరీస్ అవార్డులు దక్కించుకుంది. కొహ్రా నాలుగు అవార్డులు (సాంకేతిక విభాగంలో గెలిచిన వాటితో పాటు).. ఉత్తమ దర్శకుడు, క్రిటిక్స్ (రణదీప్ ఝూ) ఉత్తమ నటుడు, ఉత్తమ సిరీస్ (సువీందర్ విక్కీ) .. ఉత్తమ సహాయ నటుడు (బరున్ సోబ్తి) అవార్డులు దక్కాయి. ఢిల్లీ క్రైమ్ సీజన్ 2 – దహాద్ పురస్కారాల్ని అందుకున్నాయి.

## సీక్రెట్‌గా మల్టీస్టారర్ చిత్రీకరణ... ముగ్గురు హీరోలు


టాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఇప్పుడు సీక్రెట్ గా కొన్ని సినిమాలు షూటింగ్స్ కొనసాగుతూ ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో ప్రభాస్ ఒక సినిమాను చాలా సైలెంట్ గా కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు అధికారికంగా ఈ సినిమాకు సంబంధించిన ఒక అప్డేట్ కూడా ఇవ్వలేదు. కానీ సైలెంట్ గానే సినిమా షూటింగ్ ఇప్పటికే సగం వరకు చేరుకుతుంది. అయితే మరొక యంగ్ డైరెక్టర్ యంగ్ హీరోలతో కూడా ఈ సంస్థ చాలా సైలెంట్ గా ఒక సినిమా షూటింగ్ కొనసాగిస్తూ ఉండడం హాట్ టాపిక్ గా మారింది. రవితేజతో ప్రస్తుతం ఈగల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్న యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మరోవైపు సైలెంట్ గా మరొక సినిమా షూటింగ్ కూడా కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. మెరుపుల చీరలో మెరుస్తున్న అందగత్తె ఈగల్ సినిమాకు సంబంధించిన ఫైనల్ అవుట్ పుట్ అయితే సిద్ధమైంది. దాదాపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఫినిష్ అయ్యాయి. ఇక ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయడమే తరువాయి భాగం ఉన్నట్లుగా నిర్మాణ సంస్థ ఒక క్లారిటీ కూడా ఇచ్చింది. అయితే దర్శకుడు కార్తీక్ మరోవైపు మంచు మనోజ్ తో పాటు తేజ సజ్జా తో కలిసి డిఫరెంట్ మల్టీస్టారర్ సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు హీరోలు కనిపిస్తారట. కానీ మరొక హీరో ఎవరు అనే విషయంలో మాత్రం ఇంకా సరైన క్లారిటీ అయితే రాలేదు. త్వరలోనే ఈ విషయంలో కూడా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి అఫీషియల్ గా ఒక అప్డేట్ వచ్చే అవకాశం అయితే ఉంది. ఇక దాదాపు ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ను సైలెంట్ గా 40 శాతానికి పైగా పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. ఇక మిగిలిన షూటింగ్ కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నారు. ఇక మరొక స్టార్ హీరో ఎవరు అనే విషయంలో సోషల్ మీడియాలో కూడా చాలా రకాలుగా గాసిప్స్ అయితే వచ్చాయి. ఆ మధ్య రవితేజ ఉన్నట్లు ఒక టాక్ వచ్చింది. కానీ అది ఎంతవరకు నిజం అనేది తెలియాలి అంటే నిర్మాణ సంస్థ అధికారికంగా క్లారిటీ ఇచ్చేవరకు ఆగాల్సిందే.

# సీనియర్ ఎన్టీఆర్‌కు బాగా నచ్చిన సినిమా అదే






సీనియర్ మోస్ట్ నటుడు.. తెలుగు వారి ఆత్మబంధువు.. అన్న ఎన్టీఆర్ నటించిన చిత్రాలు వందల్లో ఉన్నాయి. సాధారణంగా అన్నగారు నటించిన చిత్రాలలో అందరికీ అన్ని నచ్చిన చిత్రాలే. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి విభేదాలు లేవు. ఆయన రౌడీగా నటించినా.. రాముడుగా నటించినా.. పిచ్చి వుల్లయ్యగా నటించినా.. ఉపాధ్యాయుడిగా యాక్ట్ చేసినా.. ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్. ఇవన్నీ ప్రజలు ఆదరించి.. నెత్తిన పెట్టుకున్న సినిమాలే. అయితే.. మరి అన్నగారికి నచ్చిన సినిమా ఏది? అంటే.. మాత్రం చెప్పడం కష్టం.




ఆదిలో ఆయనకు పిచ్చివుల్లయ్య బాగా నచ్చింది. తర్వాత.. అన్నగారే తీసుకున్నశ్రీకృష్ణ పాండవీయం నచ్చింది. ఇలా.. అన్నగారి టేస్ట్ ఎప్పటికప్పుడు మారిపోయింది. అయితే.. ఎప్పుడు ఎలా మారినా.. అన్నగారికి చారిత్రక నేపత్యం ఉన్న సినిమాలు అంటే చాలా ఇష్టం. వాటికోసం.. అన్నగారు ఎంతో కష్టపడే వారు. ఇలా నటించిన చిత్రాలను ఆయన తన హిస్టరీ ఆఫ్ ఎన్టీఆర్ అనే పుస్తకంలో రాసుకున్నారు. ఇలా.. రాసుకున్న చిత్రం.. శ్రీ నాథ కవిసార్వభౌమ. ఈ సినిమాను.. బాపు దర్శకత్వంలో తీశారు. ఈ సినిమా పూర్తిగా మహాకవి .. శ్రీనాథుడికి సంబంధించిన జీవితాలను గుదిగుచ్చి రాసిన.. కథ.

ఈ సినిమాలో కమర్షియల్ ఎలిమెంట్స్ ఏమీ లేవు. కేవలం అన్నగారు శ్రీనాథుడిగా, జయసుధ ఆయన భార్యగా నటించారు. దీనిపై నిర్మాతలు పెద్ద ఎక్స్పెక్టేషన్స్ పెట్టుకోవడం గమనార్హం. ఎందుకంటే.. అన్నగారు నటించిన అనేక పౌరాణిక చిత్రాలు సూపర్ డూపర్ హిట్టయ్యాయి. పైగా.. ప్రసిద్ధ దర్శకులు.. బాపు, ప్రసిద్ధ రచయిత రమణల మేలు కలయికలో రూపొందిన చిత్రం కావడంతో నిర్మాతలు చాలానే ఆశలు పెట్టుకున్నారు. ఇక, అన్నగారుసైతం.. శ్రీనాథుడి చరిత్రను చదివిన తర్వాత.. ఈ సినిమాకు ఒప్పుకొన్నారు. ఆయనే స్వయంగా మేకప్ కూడా వేసుకున్నారు.

ఇలా.. అన్నగారు ప్రాణం పెట్టారు కాబట్టి.. ఈ సినిమా తనకునచ్చిన సినిమాల్లో పెద్ద చోటు దక్కించుకుందని.. అన్నగారే చెప్పారు. అయితే.. అనూహ్యంగా అప్పటికే తెలుగు ప్రేక్షకుల నాడి మారిపోయిన నేపథ్యంలో ఈ సినిమా పట్టుమని 50 రోజులు కూడా ఆడలేదు. దీంతో ఇది ఫట్ అయింది. ఫెయిల్యూర్ జాబితాలోకి వెళ్లిపోయింది. కానీ.. అన్నగారు మాత్రం తనకు నచ్చిన సినిమా అంటూ.. పదే పదే ఇదే సినిమా గురించి చెప్పడం గమనార్హం.





ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# మొనోకినీలో మందాకినీలా అమైరా దస్తూర్

బాలీవుడ్ బ్యూటీస్ సమయం దొరికితే అలా సేదతీరడం కోసం విదేశాలకి ఎగిరిపోతారు. అక్కడ ప్రకృఎతి అందాలని ఆశ్వాదిస్తూ పరవశించిపోతారు. నిత్యం షూటింగ్ లతో బిజీగా ఉండే లైఫ్ లో అదే కాస్తా ఉపశమనం. అందుకే వెకేషన్ ట్రిప్ లు ప్లాన్ చేస్తూ ఉంటారు. సెలబ్రిటీ లైఫ్ లో ఉన్న అందరూ ఈ వెకేషన్ ట్రిప్స్ కి వెళ్తూ ఉంటారు. ముఖ్యంగా హీరోయిన్స్ అందరూ మాల్దీవుల్లో విహరించడానికి ఇష్టపడతారు. వారు కూడా సెలబ్రిటీలకి ప్రత్యేకమైన ప్యాకేజీలు ఇవ్వడంతో మాల్దీవుల్లో బీచ్ అందాలని ఆశ్వాదిస్తూ ఫుల్ గా ఎంజాయ్ చేస్తారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ అమైరా దస్తూర్ మాల్దీవుల్లో తన వెకేషన్ ట్రిప్ ఫోటోల ని షేర్ చేసుకుంది. ఈ ఫోటోలలో ఆమె మొనోకినీ ధరించి సాగరంలో బోట్ రైడ్ చేస్తూ ఉంది. వాటర్ బైక్ పై ఎంజాయ్ చేస్తూ హాట్ హాట్ ఫోటోలని ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇదేదో కొత్తగా ఉందే.. ప్రస్తుతం ఈ ఫోటోలు కాస్తా వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ బ్యూటీస్ గ్లామర్ షో చేయడంలో ముందుంటారు. తమని తాము షోకేస్ చేసుకోవడానికి పెద్దగా ఇబ్బంది పడరు. అందుకే బీచ్ లో బికినీ షూట్లతో ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఈ ఫోటోలు వారిని ఫాలో అయ్యే ఫ్యాన్స్ కి మాత్రం కావాల్సినంత ఆనందం ఇస్తాయి. అమైరా ఫోటోలని కూడా ఫ్యాన్స్ ఆశ్వాదిస్తున్నారు. ఇదిలా ఉంటే అమైరా దస్తూర్ ఇస్సాక్ సినిమాతో బాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. తరువాత వరుస అవకాశాలు అందుకుంటూ వచ్చింది. తెలుగులో సందీప్ కిషన్ కి జోడీగా మనసుకి నచ్చింది. రాజ్ తరుణ్ తో రాజుగాడు సినిమాలలో హీరోయిన్ గా నటించింది. ఈ రెండు డిజాస్టర్ కావడంతో మళ్ళీ బాలీవుడ్ బాట పట్టింది. అక్కడ సినిమాలతో పాటుగా వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తోంది. ఇప్పటికే మూడు వెబ్ సిరీస్ లలో అమైరా నటించింది. ఆమె చివరిగా ప్రభుదేవా భగీరా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. అలాగే బొంబాయ్ మేరా భాయ్ అనే వెబ్ సిరీస్ లో ఈ ఏడాది కనిపించింది.







# మెరుపుల చీరలో మెరిసిపోతున్న అందం

రెండు దశాబ్దాల క్రితం హిందీ బుల్లితెర ప్రేక్షకులకు యే మేరి లైఫ్ హై సీరియల్ తో పరిచయం అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఇంకా కూడా తన సత్తా చాటుతూనే ఉంది. ప్రస్తుతం అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా తనకు వచ్చిన ప్రతి ఒక్క అవకాశం ను సద్వినియోగం చేసుకుంటూ నాలుగు పదుల వయసులో కూడా దుమ్ము రేపుతోంది. షామా సికిందర్ సోషల్ మీడియా ఫోటోలు మరియు వీడియోలను చూస్తే ఆమె వయసు నాలుగు పదులు దాటింది అంటే నమ్మశక్యంగా ఉండవు. పాతికేళ్ల అందాల అమ్మాయి అన్నట్లుగా ఉంటుంది. అలాంటి అందగత్తె కి ఇన్నాళ్లు దక్కాల్సిన విజయాలు దక్కలేదు అనేది చాలా మంది అభిప్రాయం. తాజాగా మరోసారి సోషల్ మీడియా ద్వారా కుర్రకారుకు షాక్ ఇస్తూ షామా సికిందర్ ఈ చీర కట్టు ఫోటోలను షేర్ చేసింది. మెరువుల చీరలో మెరుస్తూ మతి పోడుతున్న షామా ఫోటోలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ రేంజ్‌లో చీరతో అందంగా కనిపించడం ఈమెకే సాధ్యం అంటున్నారు. షామా సికిందర్ హిందీలో బైపాస్ రోడ్ అనే సినిమాలో నటించి ఆ తర్వాత పెద్దగా కనిపించడం లేదు. మ్యూజిక్ వీడియోస్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్, బుల్లి తెర ఇలా అన్ని చోట్ల కూడా షామా బిజీగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో ఇన్ స్టాగ్రామ్ లో షామా సికిందర్ ఫోటోలు జనాల్లో రీచ్ ను సొంతం చేసుకుంటూ ఉంటాయి.





# మట్కా డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ త్వరలో తిరిగి యాక్షన్‌లోకి దిగుతున్నారు. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్‌తో కలిసి తన తొలి పాన్ ఇండియన్ చిత్రం మట్కా రెగ్యులర్ షూట్‌ను ప్రారంభిం చేందుకు సిద్ధంగా ఉన్నారు. వైర ఎంటర్‌టైన్మెంట్స్‌పై మోహన్ చెరు కూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించనున్న ఈ చిత్రం డిసెంబర్ నుండి సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీ స్‌తో టీమ్ బిజీగా ఉంది. 1958-1982 మధ్య జరిగే కథ కావడంతో 50, 80ల మధ్య వాతావరణాన్ని రిక్రియేట్ చేయడానికి భారీ సెట్లు



రూపొందించారు. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సం ఘటన ఆధారంగా తెరకెక్కనున్న ఈ కథ వైజాగ్ నేపథ్యంలో సాగుతుంది. హైదరాబాద్‌లో ఓల్డ్ వైజాగ్ సిటీని తలపించే భారీ సెట్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అద్భుతమైన యాక్షన్ సన్నివేశా లను వుంటాయి. నలుగురు ఫైట్ మాస్టర్లు యాక్షన్‌ని పర్య వేక్షిస్తారు. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్ తేజ్ నాలుగు విభిన్నమైన గెట ప్లలో కనిపించనున్నారు. వరుణ్ తేజ్‌కు హయ్యెస్ట్ బడ్జెట్ ఎంటర్‌టై నర్‌గా ఉండే ఈ సినిమా కోసం వరుణ్ పూర్తి మేక్‌ఓవర్ అవుతు న్నారు. వరుణ్ తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్స్‌గా నటి స్తున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, కన్నడ కిషోర్ కీలక పాత్రల్లో కనిపిస్తారు.



# 21 సంవత్సరాల తరువాత ఒకే స్టూడియోలో షూటింగ్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో తమదైన క్రేజ్, ఇమేజ్ను సొంతం చేసుకున్న లెజెండ్రీ యాక్టర్స్ సూపర్ స్టార్ రజినీకాంత్, యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్. ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో వీరికున్న ఫ్యాన్ ఫాలోయింగ్, మాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కెరీర్ ప్రారంభంలో వీరి ద్దరూ కలిసి సినిమాలు చేసి అభిమానులను అలరించిన సం గతి తెలిసిందే. స్టార్స్గా ఎదిగే క్రమంలో ఎవరికీ వారు మైల్ స్టోన్ మూవీస్తో ఎవరూ అందనంత గొప్ప స్థాయికి చేరుకు న్నారు. ప్రస్తుతం వీరిద్దరూ ఒకే స్టూడియోలో తమ సినిమా లకు సంబంధించిన షూటింగ్స్లో పాల్గొన్నారు. ఒకే స్టూడియోలో ఉన్నామని తెలుసుకున్నవారు ఒకరినొకరు కలుసు కుని గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఇలా ఒకే స్టూడి యోలో వీరిద్దరూ షూటింగ్స్ జరుపుకోవటం, అక్కడే కలుసుకోవటం జరిగి 21 సంవత్సరాలు అయ్యాయి. శంకర్ దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ కాంబినేషన్లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ ఇండియన్ 2. ఈ సినిమా షూటింగ్ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరీ నాలో జరుగుతోంది. దీనికి సమీపంలోనే సూపర్ స్టార్ రజినీ కాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వంలో టి.జె. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోన్న మరో భారీ బడ్జెట్ చిత్రం తలైవర్ 170 షూటింగ్ జరుగుతోంది.



# షష్టిపూర్తి చిత్రీకరణ 80 శాతం పూర్తి

రూపేష్ కథానాయకుడిగా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 37 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ కథానాయిక. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. సినిమా చిత్రీకరణ 80 శాతం పూర్తి అయ్యింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. లుక్ చాలా బావుందని, దర్శకుడు పవన్ ప్రభకు ఇది తొలి చిత్రమైనప్పటికీ చక్కగా డిజైన్ చేశారని, సినిమా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ "పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రుల పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటు తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడు. ఆ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. కొంత టాకీ, ఇంపార్టెంట్ యాక్షన్ సీన్ ఒకటి బాలన్స్ ఉంది. ఆ యాక్షన్ సీన్ కోసం మా హీరో రూపేష్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటున్నారు. 'లేడీస్ టైలర్' తర్వాత రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారు కలిసి నటిస్తున్న చిత్రమిది. ఇందులో వాళ్ళిద్దరూ వివిధ వయసులో కనిపిస్తారు. ఓ రెట ఎపిసోడ్ కూడా వాళ్లపై తీశాం. వాళ్ళిద్దరూ 30 ఏళ్ళ క్రితం ఎలా ఉండేవారో అందులో అలా ఉంటారు. యానాం సమీపంలోని తాతపూడిలో తీశాం. సినిమాలో మొత్తం 80 లొకేషన్లు ఉన్నాయి. రాజమండ్ర పరిసర ప్రాంతాల్లో ఎక్కువ శాతం చిత్రీకరణ జరిగింది. గోదావరి హృదయాన్ని, అక్కడ అందాన్ని ఆవిష్కరించే ప్రాంతాల్లో చిత్రీకరణ చేశాం. సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. ఒక్క పాటను రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్ వేసి చిత్రీకరించాం. మిగతా పాటలను గోదావరి ప్రాంతంలో తీశాం. సినిమాలో మంచి మ్యూజికల్ జర్నీ ఉంటుంది. అందుకని, ఇసైజ్ఞాని ఇళయరాజా గారిని తీసుకున్నాం. బలమైన భావోద్వేగాలను ఆవిష్కరించడానికి ఆయన అయితే న్యాయం చేస్తారని మా నమ్మకం" అని చెప్పారు. సినిమా హీరో, నిర్మాత రూపేష్ మాట్లాడుతూ "కుటుంబ బంధాలు, విలువల నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. రాజేంద్రప్రసాద్, అర్చన వంటి సీనియర్ హీరో హీరోయిన్లతో నటించడం లెర్నింగ్ ప్రాసెస్ అండ్ బ్లెస్సింగ్! కథ విన్న వెంటనే మా సంస్థలో నిర్మించాలని నిర్ణయించుకున్నా. ఉన్నత సాంకేతిక విలువలతో రాజీ పడకుండా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలని మా ప్రయత్నం. దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా గారితో పాటు కళా దర్శకుడు తోట తరణి వంటి మహామహులతో సినిమా చేయడం కోసం ఏడాది పాటు కృషి చేశాం. మంచి కథతో రూపొందుతున్న సినిమాలో నేను భాగం కావడంతో పాటు నిర్మిస్తున్నందుకు సంతోషంగా ఉంది. 80 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది. త్వరలో కొత్త షెడ్యూల్ మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని చెప్పారు.

# ఈగల్ షూటింగ్ పూర్తి

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్ థియేట్రికల్ రాకకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి రవితేజ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 50 డేస్ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో రవితేజ డెస్క్‌పై చాలా ఆయుధాలతో కనిపించారు. స్టైలిష్ డ్రెస్సింగ్ లో చాలా ఇంటెన్స్ లుక్ లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో క్యూరియాసిటీ పెంచింది. కౌంట్‌డౌన్ ప్రారం భం కావడంతో మేకర్స్ మరింత దూకుడు పెంచారు. సినిమాలో రవితేజ మల్టీ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తు న్నారు. కావ్య థాపర్ కథానాయికగా నటిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్ మరో కథానాయికగా నటిం చింది. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణం.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 1 డిసెంబర్ 2023

# మహేష్ ఫ్యాన్స్‌ని హర్ట్ చేసిన రాజమౌళి

రణ్ బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యానిమల్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లోని మల్లారెడ్డి కాలేజ్ లో జరిగింది. ఈ ఈవెంట్ కి గెస్ట్ గా సూపర్ స్టార్ మహేష్, రణ్ బీర్ కపూర్ వచ్చారు. మహేష్ గుంటూరు కారం తర్వాత రాజమౌళి డైరెక్షన్ లోనే సినిమా చేస్తున్నారు. అయితే యానిమల్ ఈవెంట్ లో ఈ ఇద్దరు కలిసి రావడంతో సినిమా గురించి ఏదైనా అప్డేట్ ఇస్తారేమో అనుకున్నారు. కానీ ఫ్యాన్స్ ని నిరాశ పరుస్తూ అటు రాజమౌళి, ఇటు మహేష్ ఇద్దరు తమ సినిమా ప్రస్తావనే తీసుకురాలేదు. ఓపెనయ్యాడు రాజమౌళి మాట్లాడుతూ ఇండియాలో రణ్ బీర్ గొప్ప నటుడని అన్నారు. ఆర్జివి తర్వాత మళ్లీ ట్రెండ్ సెట్ చేసే డైరెక్టర్ గా సందీప్ వచ్చాడని అన్నారు. అయితే ఈలోగా యాంకర్ సుమ మహేష్ గారిని ఏదైనా ప్రశ్న అడుగుతారా అంటే లేదు దానికి ఇంకా టైం ఉందని అన్నారు. కనీసం మహేష్ పేరుని కూడా ప్రస్తావించకపోవడం సూపర్ స్టార్ ఫ్యాన్స్ ని హర్ట్ చేసింది. మరోపక్క మహేష్ కూడా అదే తీరు ప్రవర్తించారు. రాజమౌళి సినిమా గురించి సుమ అడిగితే దానికి ఇంకా టైం పడుతుందని అన్నారు మహేష్. సో రాజమౌళి మహేష్ వస్తున్నారని అనౌన్స్ చేయగానే ఎస్.ఎస్.ఎం.బి 29 గురించి ఏదైనా స్పెషల్ అప్డేట్ ఉంటుందని అనుకున్న ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. మహేష్ బాబు ఏ ఈవెంట్ లో లేనంత ఉత్సాహంగా యానిమల్ ఈవెంట్ లో ఉన్నారు. సందీప్ రెడ్డితో కచ్చితంగా ఫ్యూచర్ లో మహేష్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇదేదో కొత్తగా ఉందే.. యానిమల్ ట్రైలర్ చూశాక మెంటల్ వచ్చేసిందని చెప్పిన మహేష్ రణ్ బీర్ కు తాను పెద్ద అభిమానినని అన్నారు. ఈ సినిమా తో రణ్ బీర్ తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఏర్పరచుకునే అవకాశం ఉందని చెప్పొచ్చు. ఆల్రెడీ బ్రహ్మాస్త్ర సినిమా తెలుగులో మంచి ఫలితాన్ని అందించింది. ఈ సినిమా అంతకుమించి బ్లాక్ బస్టర్ అందుకునే అవకాశం కనిపిస్తుంది. యానిమల్ సినిమా తెలుగు రెండు రాష్ట్రాల్లో దిల్ రాజు రిలీజ్ చేస్తున్నారు. యానిమల్ మేకర్స్ మాత్రం సినిమాపై పూర్తి నమ్మకంగా ఉన్నారు. సినిమా రన్ టైం పై సందీప్ రెండ్డి ఆడియన్స్ కు క్లారిటీ ఇచ్చారు. సినిమా రన్ టైం ఎక్కువ ఉన్నా అది కచ్చితంగా మిమ్మల్ని అలరిస్తుందని అన్నారు.



# డైరెక్టర్‌తో మిల్కీ బ్యూటీ

డైరెక్టర్ తో మిల్కీ బ్యూటీ గొడవ.. అసలేం జరిగింది..? స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపుడి మిల్కీ బ్యూటీ తమన్నా ఇద్దరి మధ్య చిన్న గొడవ జరిగిందని ఆమధ్య కొన్ని వార్తలు వచ్చాయి డైరెక్టర్ తో మిల్కీ బ్యూటీ గొడవ.. అసలేం జరిగింది..? స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపుడి మిల్కీ బ్యూటీ తమన్నా ఇద్దరి మధ్య చిన్న గొడవ జరిగిందని ఆమధ్య కొన్ని వార్తలు వచ్చాయి. అనిల్ డైరెక్షన్ లో తమన్నా 2, 3 సినిమాల్లో నటించింది. 2 సినిమా షూటింగ్ టైం లోనే తమన్నాతో డైరెక్టర్ గొడవ గురించి వార్తలు వచ్చాయి. అయితే దీనిపై ఈమధ్య ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు అనిల్ రావిపుడి. ఎఫ్2 సినిమా సెట్స్ లో తమన్నా తన టైం అయిపోయింది వెళ్తానని అనగా రేపు మార్నింగ్ అందరితో కలిసి సీన్ ఉందని రావాలని చెప్పారట. కానీ తనకు మార్నింగ్ జిం ఉంటుందని తమన్నా చెప్పిందట. సినిమాలో మేజర్ కాస్టింగ్ తో ఉన్న సీన్ కాబట్టి తప్పనిసరిగా రావాలని అనిల్ రావిపుడి అన్నారట. ఆ టైంలో డైరెక్టర్ హీరోయిన్ మధ్య చిన్న డిస్టబన్స్ ఏర్పడిందట. అయితే ఈ ఇష్యూ కొనసాగకుండా వెంటనే సాల్వ్ చేసుకున్నా రట అనిల్ రావిపుడి. ఆ షెడ్యూల్ లోనే ఆ గొడవకు ఫుల్ స్టాప్ పెట్టేశామని అన్నారు అనిల్ డైరెక్టర్‌గా సినిమా త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచన ఉంటుంది. ఈ క్రమంలో డేట్స్ విషయంలో హీరో, హీరోయిన్స్‌లతో డైరెక్టర్స్‌కి కొంత అసంతృప్తి ఉంటుంది. అయితే సెట్ లో గొడవ అనగానే అదేదో పెద్దదని బయట ప్రొజెక్ట్ చేస్తారు. కానీ అక్కడ ఏమి జరగదు. అనిల్ రావిపుడి కూడా తమన్నాతో తనకు జరిగింది అసలు గొడవే కాదని అన్నారు. నితిన్ ఓపెనయ్యాడు అనిల్ రావిపుడి డైరెక్షన్ లో చేయడం వల్ల తమన్నాకి 2, 3 రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లు పడ్డాయి. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి 18 ఏళ్లు అవుతున్నా తమన్నా ఇప్పటికీ అదే ఫాం కొనసాగిస్తుంది. ఈమధ్య వెబ్ సీరీస్‌లో కూడా నటిస్తున్న తమన్నా అక్కడ మాత్రం గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. కచ్చితంగా అమ్మడికి ఈ వెబ్ సీరీస్ లు మంచి మైలేజ్ ఇస్తున్నాయని చెప్పొచ్చు. టాలీవుడ్‌లో ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్ట కుండా చేస్తున్న తమన్నా మరో ఐదేళ్లు ఇదే ఫాం కొనసాగించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. బాలీవుడ్‌లో కూడా అడపాదడపా అవకాశాలు అందు కుంటున్న తమన్నా అక్కడ మాత్రం రెచ్చిపోవడంలో వెనక్కి తగ్గట్లేదు. అయితే సౌత్‌లో తన కున్న ఇమేజ్‌కి తగినట్టుగా కథలను ఎంపిక చేసుకుంటుంది తమన్నా.



# నిర్మాత ఆరోపణలను ఖండిస్తూ దర్శకుడి సుదీర్ఘ లేఖ!

కార్తీ ఇప్పుడు కోలీవుడ్లో స్టార్ హీరో. దర్శకుడు అమీర్ 2007 చిత్రం 'పరుత్తి వీరన్'తో అరంగేట్రం చేశాడు. ప్రస్తుతం కార్తీ 'జపాన్'తో 25 సినిమాలను పూర్తి చేశాడు నిర్మాత ఆరోపణలను ఖండిస్తూ దర్శకుడి సుదీర్ఘ లేఖ కార్తీ ఇప్పుడు కోలీవుడ్లో స్టార్ హీరో. దర్శకుడు అమీర్ 2007 చిత్రం 'పరుత్తి వీరన్'తో అరంగేట్రం చేశాడు. ప్రస్తుతం కార్తీ 'జపాన్'తో 25 సినిమాలను పూర్తి చేశాడు. కార్తీతో పనిచేసిన దర్శకులం దరూ గత నెలలో జరిగిన జపాన్ ఆడియో లాంచ్కు హాజర య్యారు. ఒక్క అమీర్ తప్ప అందరూ ఈ ఆడియోలో కనిపించారు. ఒక ఇంటర్వ్యూలో దీని గురించి అడిగినప్పుడు, ఈ కార్యక్రమా నికి తనను ఆహ్వానించలేదని అమీర్ వెల్లడిం చాడు. కార్తీ అతని సోదరుడు సూర్యతో తనకు మంచి సంబంధాలు లేవని నటుడు-దర్శకుడు అమీర్ పేర్కొన్నాడు. నిర్మాత కెఇ జ్ఞానవేల్ రాజా వారి మధ్య వచ్చే వరకు తనకు సూర్య కుటుంబానికి మంచి అనుబంధం ఉందని అతడు చెప్పాడు. అతని ఇంటర్వ్యూ క్లిప్ ఇంట ర్నెట్లో వైరల్గా మారింది. ఈ నేపథ్యంలో జ్ఞానవేల్ రాజా మీడియాకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో మాట్లాడుతూ.. తాము అమీర్ను ఆహ్వానించామని, అయితే అతడు రావడానికి నిరాకరించాడని చెప్పారు. 'పరుత్తివీరన్'ను కెఇ జ్ఞానవేల్ రాజా స్టూడియో గ్రీన్ బ్యానర్పై నిర్మించి విడుదల చేశారు. నిర్మాత తన ఇంటర్వ్యూలో అమీర్ కోట్ చేసిన బడ్జెట్ కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేశాడని, తనను ఏమార్చి మోసపూరితంగా నకిలీ ఖర్చులను చూపించా డని ఆరోపించారు. అయితే, నటుడు, దర్శ కుడు శశికుమార్ అలాగే సముదిరకని అమీర్కు మద్దతుగా నిలిచారు. పరుత్తివీరన్ పెండింగ్ షూటింగ్ పూర్తి చేయడం కోసం అమీర్ చాలా డబ్బు అప్పు తెచ్చారని, జ్ఞానవేల్ రాజా ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. నితిన్ ఓపెనయ్యాడు పరుత్తివీరన్కి దర్శకత్వం వహించినందుకు గాను జ్ఞానవేల్ రాజా తన జీతం(పారితోషికం)తో అమీర్ అప్పులను తీర్చిన మాట వాస్తవమే అయినా, సినిమా బడ్జెట్ తన లెక్కలను మించిపోవడంతో అమీర్ తన జేబులో నుండి డబ్బు ఖర్చు చేసి నట్లు సమాచారం. ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు అమీర్ ఇంతకుముందు జ్ఞానవేల్ రాజా, సూర్య, కార్తీలపై కూడా కేసు పెట్టారు. ఇప్పుడు తాజాగా జ్ఞానవేల్ రాజా చేసిన ఆరోప ణలపై స్పందించిన అమీర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అతని పత్రికా ప్రకటన సారాంశం ఇలా ఉంది. ఇదేదో కొత్తగా ఉందే.. "నిర్మాత జ్ఞానవేల్ రాజా నాపై చేసిన ఆరోపణలు, దూష ణలు, కొద్దిరోజుల క్రితం నాపై వచ్చిన విపరీత మైన మాటలు, అవాస్తవ వార్తలపై స్పందించా లని కోరుతున్న మీడియా మిత్రులందరికీ ఈ ప్రకటన. పత్తివీరన్కి సంబంధించిన కేసు ఇంకా కోర్టులో పెండింగ్లో ఉన్నందున, న్యాయ వాది సూచనల మేరకు నేను ఇప్పటికీ స్పం దించడం లేదు. దానివల్ల మీడియా మిత్రులను కూడా కలవడం లేదు. దీనికి వేరే కారణం లేదు. అయితే, ఈ సమస్య సహా సోషల్ మీడి యాల్లో నిరంతరం ప్రచారం అవుతోంది కాబట్టి, నేను కొన్ని వివరణలు ఇవ్వాలను కుంటున్నాను.

